మంగోలియా విదేశాంగ మంత్రి శ్రీ రించిన్ గౌరవార్థం నిన్నరాత్రి ఇక్కడ విందుచేసిన సందర్భంలో శ్రీ చవాన్ ప్రసంగిస్తూ పై విధంగా చెప్పారు.

ప్రపంచానికి శాంతి, భద్రత, చేకూర్చడం పట్ల ఉభయదేశాలకు ఆసక్తికలదని, భారత్ మంగోలియాలు శాంతికాముక దేశాలని, అందువల్ల ఉభయదేశాల దక్పథం ఒకే విధంగా వున్నదని ఆసియా ప్రజల ఆశలు ఆశయాలు నెరవేరడానికి వీలుగా ఈ ఖండానికి శాంతి అత్యవసరమని ఉభయ దేశాలు గట్టిగా విశ్వసిస్తున్నవని అన్నారు.

భారత ఉపఖండంలో సమస్యలను పరిష్కారంలో భారత్ చేస్తున్న కృషి మంగోలియా బలపరుస్తున్నందుకు చవాన్ కృతజ్ఞతలు తెలిపారు.

ఉపఖండంలో స్థిరమైన శాంతికోసం భారత్ కృషి చేస్తున్నదన్నారు.

భారత్ మంగోలియాల మధ్య వాణిజ్యం విస్తృతం కావాలని భారత్ కోరుతున్నదన్నారు.

శ్రీ రించిన్ పర్యటన మన ఉభయ దేశాల మధ్య గల మైత్రి సదభిప్రాయ మరింత పెంపొందడానికి తోడ్పడగలదనడంలో సందేహం లేదని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

మంగోలియా విదేశాంగ మంత్రి శ్రీ రించిన్ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నప్పుడు మంగోలియా అధ్యక్షుడు పెండేవాల్ ప్రధాన మంత్రి బజ్వంక్‌లను పంపిన సందేశాలు అందచేశారు.

మంగోలియా పరిశ్రమల మంత్రి గాంధిని ఆయన ఆహ్వానించారు.

మద్రాసులో పెద్ద ఇ.ఎస్.ఐ. ఆసుపత్రి

మద్రాసు, నవంబరు 18: మద్రాసులో త్వరలోనే రెండు కోట్ల ఖర్చుతో ఇ. ఎస్. ఐ (కార్మిక బీమా) ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందనీ, ఈ నెల 30 న దీనికి శంకుస్థాపన జరుగుతుందని కేంద్ర కార్మికశాఖ అదనపు కార్యదర్శి శ్రీ టి. ఎస్.సర్దీ నారాయణ ఇక్కడ చెప్పారు.

తల నొప్పా?

2 ఆస్ప్రో తీసుకోండి

ఫైకోఫైన్ ఆస్ప్రో నొప్పిని అతిశీఘ్రంగా తొలగించును

ASPRO Nicholas

A.G.&M.75

పారిశ్రామిక యాజమాన్య వికేంద్రీకరణ: ప్రభుత్వ అభిమతమని ప్రధాని సూచన

న్యూఢిల్లీ, నవంబరు 18 : పారిశ్రామిక యాజమాన్యాన్ని విస్తృతంగా వికేంద్రీకరించాలని ప్రభుత్వం అభిలషిస్తున్నదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ పేర్కొన్నారు.

ఇక్కడ రేపు రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ ప్రారంభోత్సవం చేసే యువ పారిశ్రామిక వేత్తల జాతీయ సదస్సుకు,ప్రధాని ఒక సందేశంలో ఒక్కొక్కప్పుడు, ప్రభుత్వ నిబంధనలు, ఆటంకంగా తయారయేవిగా ఉండటం జరుగుతుందని అటువంటి వాటిని మార్చటం జరుగుతుందనీ పేర్కొన్నారు.

యువపారిశ్రామికవేత్తలు, ప్రభుత్వం తమకు మార్గం సులభం చేసిపెట్టాలని కూర్చో కూడదనీ, అభివృద్ధి కృషిలో హర్గదర్శకులుగా ఉండేట్లు చొరవ తీసుకోవాలనీ, అప్పుడు ప్రభుత్వమే వారి ప్రయత్నాలకుతప్పని సరిగా మద్దతు విస్తవలసిన నిర్బంధం ఏర్పడుతుందనీ, ఆమె సూచించారు.

కొత్తమార్గం కనిపెట్టడం స్తోమత, కొన్ని చిక్కులు ఎదురయే ప్రమాదంటనా కూడా సాహసంతో చొరవ తీసుకొనే లక్ష్యం చక్కగా నిర్వహించటం ప్రస్తుతం దేశంలో అవసరమయిన లక్ష్యం అని ప్రధాని పేర్కొన్నారు.

సింహాచలంలో తాండ తయారీ ఫ్యాక్టరీ

విశాఖపట్నం, నవంబరు 18: విశాఖ శ్రీకాకుళం, తూర్పు గోదావరి జిల్లాలలో విరివిగా లభ్యం అయే మామిడి వల్ల ఇతర ఫలాలతో ఆధునిక పద్ధతుల పై తాండ తయారు చేసి, దేశంలోని వివిధ ప్రాంతాలకా, విదేశాలకి కూడా ఎగుమతి చేసే లక్ష్యముతో రు. 4 లక్షల వ్యయంతో ఒక కర్మాగారాన్ని నెలకొల్పడానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ కర్మాగారానికి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫ్రెషనిస్టియల్ కార్పొరేషన్ రు. 2 లక్షల 15 వేలు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు రు. 60 వేలు మంజూరు చేశారు. ఫల రసాల వస్తువుల తయారీలో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని రూపొందించిన "సెంట్రల్ ఫుడ్ టెక్నాలజికల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్" (మైసూర్) వారు ఈ కర్మాగారానికి సాంకేతిక సహాయాన్ని అందచేస్తున్నట్లు మేనేజింగ్ పార్టనర్ శ్రీ కె. తిప్పారావు తెలియచేశారు. సింహాచలంలో ఈ కర్మాగారం నెలకొల్పుతున్నారు.

భారత్‌తో స్నేహాభివృద్ధి: నేపాల్ ప్రధాని ఆకాంక్ష

ఖాట్మండూ, నవంబరు 18: భారత్‌తో స్నేహసంబంధాలను మరింత విస్తృతపరిచి బలపరచుకోడానికి కృషి చేయడమే తమ ప్రభుత్వ విధానమని నేపాల్ ప్రధాని శ్రీ నాగేంద్రప్రసాద్‌రిజల్ చెప్పారు.

నేపాల్‌రాజు వీరేంద్ర ఇటీవల ఢిల్లీ వెళ్లినప్పుడు భారత నాయకులతో జరిపిన చర్చలు ఉభయ దేశాల మధ్య సదభిప్రాయం పెంపొందడానికి తోడ్పడినవని అయన అన్నారు.

నేపాల్‌లోని నీటివనరులను ఉభయ దేశాలు కలసి సద్వినియోగపరచడానికి కృషి చేస్తున్నవని, ముఖ్యంగా ఈ కృషి భారత్‌లో వరదలను అదుపు చేయడానికి తోడ్పడుతున్నదని శ్రీ రిజల్ పేర్కొన్నారు.

పదేజలాల వినియోగంపై ఉభయ దేశాల కలసి ఎరికొన్ని పథకాలు చేపట్టే విషయమై కూడా చర్చలు జరుగనున్నవని, దీనివల్ల భారత్, నేపాల్‌ల మధ్య సహకారం సరికొత్త వృద్ధి కాగలదని అయన అన్నారు.

విజయవాడలో బాలల చిత్రలేఖనం పోటీలు

విజయవాడ, నవంబరు 18 : నేటిఉదయం ఇక్కడ మున్సిపల్ స్టేడియంలో పిల్లల చిత్రలేఖనం పోటీలు జరిగాయి. 160 మందిపైగా బాలలు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టరు శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డి, రెవరెండు సాల్మన్‌రాజు, శ్రీమతి ఎన్.వినోద్ ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

ఈ క్రింది వారికి బహుమతులు లభించాయి. సీనియర్లు : (10—14 వీళ్ళలోపు వయస్సుగల పిల్లలు) మొదటి బహుమతి కె. లాయగోపాల్ (బాల భారతి పాఠశాల) రెండవ బహుమతి ఎ. ఎస్. ఎస్. సుమీల్‌కుమార్ (మాంటిసోరి ఉన్నత పాఠశాల), మూడవ బహుమతి : సి.మాలామార్గరెట్ (బిషప్‌అజరయ్యఉన్నతపాఠశాల),ప్రత్యేక బహుమతి: టి. రాజేంద్రకుమార్ (బందరు హిందూ కళాశాల)

జూనియర్లు : మొదటి బహుమతి : జి. రజని (బిషప్ అజరయ్య ఉన్నత పాఠశాల) రెండవ బహుమతి : ఎం. హెచ్. దిలీప్(బాల భారతి), మూడవ బహుమతి : బి. గీతారాణి, విజయలక్ష్మి బిషప్ అజరయ్య ఉన్నతపాఠశాల).

సబ్‌జూనియర్లు : మొదటి బహుమతి : అనూరాధాసంతానం(లిట్‌కిన్డర్ ఉన్నతపాఠశాల), రెండవ బహుమతి : కె. కృష్ణ(బాల భారతి), మూడవ బహుమతి : ఎ. భార్గవ రావ్(శారద వల్లిక్ స్కూలు.)

న్యాయశాఖామంత్రి శ్రీఅలీఖాన్ 19వ తేదీ సాయంత్రం మున్సిపల్ స్టేడియంలో బహుమతులు పంచిపెడతారు.

బంగ్లా సరిహద్దులో గెరిల్లా దళాల పోరాటం: అమెరికా వెల్లడి

వాషింగ్టన్, నవంబరు 18 : బంగ్లాదేశ్ సరిహద్దు గస్తీ చౌకీవద్ద చాలా సంవత్సరాలుగా గెరిల్లా దళాలకు, బంగ్లాదేశ్ ప్రభుత్వ దళాలకు మధ్య పోరాటం జరుగుతున్నదని అమెరికా విదేశాంగ మంత్రిత్వశాఖ వర్గాలవారు తెలిపారు.

బంగ్లాదేశ్ సరిహద్దులో కొనసాగుతున్న సంఘర్షణలలో భారతీయ సైనిక దళాలజోక్యం కలదన్న సూచనలు లేవని వీరు అన్నారు.

గెరిల్లాదళాలకు భారతీయ సైన్యాధికారుల మద్దతు కలదని పత్రికలలో వచ్చిన వార్తలపై విదేశాంగశాఖ అధికారులు వ్యాఖ్యానిస్తూ పై విధంగా అన్నారు.

బంగ్లాదేశ్ సరిహద్దులలో పోరాటం గత రెండు వారాల నుంచే గాక, కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్నదని తమకు సమాచారం చేరిందనిఅమెరికన్ అధికారులు పేర్కొన్నారు.

భారత్, బంగ్లాదేశ్ ప్రతినిధుల సమావేశం

అగర్తలా, నవంబరు 18 : భారత్,బంగ్లాదేశ్ అధికార ప్రతినిధులు నిన్న ఇక్కడ సమావేశమై, రెండిట్లా బిల్లాల సరిహద్దు గుర్తింపుపై చర్చలు జరిపారు.

బెంగుళూరు పాల ఫ్యాక్టరీ పదార్థాల రేట్లు తగ్గింపు

బెంగుళూరు నవంబరు 18 : కర్ణాటక ప్రభుత్వం నడుపుతున్న బెంగుళూరు పాల ఫ్యాక్టరీవారు— బహిరంగ మార్కెట్ పాలు, పాల పదార్థాల ధరలు తగ్గింపు, (ప్రధాన20సూత్రాల కార్యక్రమం అమలు, (ప్రముఖులందరికాంధి 58వ జన్మదినోత్సవం గుర్తింపుగా ఆడంబరం అవుతున్నారు.

వ్యవసాయ మంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ ఈ విషయాన్ని విలేకరులకు చెబుతూపాల ధర(పూర్తగా పాశ్చరైజ్‌డ్) లీటరు రు 1—90 నుంచి రు1—80కి, పాలధరలు(40 శాతంవెన్నతో) ధర రు 12వ నుంచి రు 10 లకు (అర్థ పుష్పులు చేస్తే) తగ్గించబడుతుంది (ప్రకటించారు.

ఆరోగ్యకరమైన కొత్త పాలు పరిశీలించేందుకు (పొడి పదార్థం) కె. జి. రు 10లు (అర్థ పుష్పులు చేస్తే) స్కిమ్డ్ మిల్క్ (బలహీన పాలు) లీటరులు 50 పైసలకు (పారిశ్రమదారులో మాత్రమే) కె. జి. రు 17—50 లకు, నెయ్యి కె. జి. రు 19 లకు పూర్తి పాల పొడి కె. జి. రు 2లకు అమ్మకానికి పెట్టినట్లు జరిగినవని కూడా మంత్రి వివరించారు.

కర్ణాటక వ్యవసాయక పారిశ్రామిక సంస్థలు 82 లక్షల బడ్జెట్‌లో నెలకొల్పిన సొక్కబొగ్గు మేరకు ఈ నెల 24న ప్రారంభోత్సవం జరుగుతుందని కూడా మంత్రి చెప్పారు. దీని యంత్రాలన్ని ఇటీ నుంచి తయారుచేశారు. రోజుకు 50 టన్నుల సొక్కబొగ్గుతయారు అవుతుందని ఇది ఇనుమును ఇది తయారుచేస్తుంది.

యు. పి లో బోగస్ లముపరిశ్రమలు

లక్నో, నవంబరు 18: ఉత్తరప్రదేశ్‌లో రిజిస్టరు అయిన 12,000 చిన్న పారిశ్రామిక సంస్థలలోను 11,000 వరకు అసలు లేకపోవడం లేదా పని చేయకపోవడం జరిగినందున వాటి రిజిస్ట్రేషన్‌లను రాష్ట్రప్రభుత్వం రద్దు చేసినట్లు అధికార ప్రకటన జరిగింది. ఈ పరిశ్రమలు బోగస్, ఉక్కు, అల్యూమినియం, కోటాలు పొందుతున్నవి. రద్దుఅయిన వాని కోటాలను పని చేస్తున్న వానికి అవసరాలు, వాడకం బట్టి తిరిగి కేటాయింపు చేశారు.

రు 3న్నర కోట్లతో విశాఖ నౌకా నిర్మాణ కేంద్రం అభివృద్ధి

విశాఖపట్నం, నవంబరు 18 : విశాఖపట్నంలోని హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్రంలో రు. 346 లక్షల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమం అమలు పరచబడుతోందని, ఈ అభివృద్ధి పథకాల ద్వారా నౌకల నిర్మాణం సంఖ్య పెరుగగలదని,మొదటి దశలో సంవత్సరానికి నాలుగు నౌకలు నిర్మించే శక్తి, రెండవ దశలో సంవత్సరానికి ఆరు నౌకలు నిర్మించే శక్తి ఇదివరకు కలుగుతుందని హిందుస్థాన్ డాక్‌యార్డ్ చైర్మన్ శ్రీ ఎస్. బాలస్వామి తెలియచేశారు.

ఇండియా గ్రీస్ షిప్ కంపెనీ వారిచే నిర్మిస్తున్న "ఇండియన్ ఎక్స్‌ప్లోరర్" అనే 14,355 టన్నుల బహుళార్థ సాధక సరకు రవాణా నౌకకి ఆంధ్రప్రదేశ్ మహోత్సవం ఇండియా గ్రీస్ షిప్ కంపెనీ ప్రధాన కార్యాలయం చైర్మన్ శ్రీ ఆనంద్ పరిపుగ శ్రీమతి సావిత్రిఆనంద్ ఈ నౌకపై ప్రవేశం చేయించారు.

శ్రీ కె. సి. ఆనంద్ ఈ సందర్భంగా ప్రసంగించారు. తమ సంస్థకి ఇప్పటికి 2,76,588 టన్నుల బరువుగల 21 నౌకలు ఉన్నాయనీ, సమీప్యపు నౌకలు కూడా త్వరలోనే ప్రయోగాలు జరుగుతున్నాయనీ కూడా అన్నారు. హిందుస్థాన్ షిప్‌యార్డు కార్మికులు సంస్థలు దివిటీ సంస్థ తరఫున రు. 30,000 విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. (స్టాఫ్)

బంగ్లా - సౌదీఅరేబియా దౌత్యసంబంధాలు

ఢాకా, నవంబరు 18 : బంగ్లాదేశ్—సౌదీఅరేబియాల మధ్య దౌత్య సంబంధాలు నెలకొల్పుతూ ఒప్పందం సంతకాలు జరిగినవి.

అహ్మదాబాద్ క్రికెట్ పోటీ: భారత్‌చే 7కి 273 పరుగులు

అహ్మదాబాద్, నవంబరు 18 : ఇక్కడ భారత—శ్రీలంకల మధ్య జరుగుతున్న రెండవ అనధికార టెస్ట్ క్రికెట్ పోటీలో నేడు మొదటి రోజు ఆట ముగిసే వేళకు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 7 వికెట్ల నష్టానికి 273 పరుగులు చేసింది. సురేంద్రఅమర్‌నాథ్ 118 పరుగులు చేయడం నెట్టి లబలో విశేషం.

స్కోరు వివరాలు : సి. ఎ. ఎస్. వికెట్ 12, ఎ. పి. గవుర్‌గాడ్ 54, సురేంద్ర అమర్‌నాథ్ 118, బి. ఆర్. విశ్వనాథ్ 0, ఎ. వి. సుర్‌కడ్ 37, మొహిందర్ అమర్‌నాథ్ 10, ఎస్. అబిద్‌అలీ(నాటవుట్)25, ఆర్. టాండన్ 4, ఎస్. వెంకటరాఘవన్ (నాటవుట్) 15. అదనపు పరుగులు 18. మొత్తం 7 వికెట్ల నష్టానికి 273 పరుగులు.

ఖాదీకి హెచ్చు రిబేటు

బాంగ్లాలు, నవంబరు 18 : పట్టు ఖాదీ అమ్మకాలపై రిబేటును కేంద్ర ప్రభుత్వం 10 నుంచి 15 శాతానికి పెంచినట్లు ఖాదీ—గ్రామీణ పరిశ్రమల కమిషన్ (ప్రకటించింది. ప్రధాని శ్రీమతిఇందిరాగాంధి ఈ నెల 19 నుంచి వచ్చే మార్చి 31 వరకు ఖాదీ అమ్మకాలలో పాల్గొంటారు.

మహిళలకు

మీ అవసరమేమిటో మాతో చెప్పండి

మీకోసం ఒక పథకం రూపొందించాం



కొంత విరామం ఉండే మహిళలు కుటుంబ ఆదాయాన్ని ఎక్కువ చేసేందుకు ఇప్పుడు అవకాశం ఉంది. మహిళా ప్రధాన క్షేత్రీయ పథకం యోజనలో ఏజంటుగా చేరండి: క్యుములేటివ్ టైమ్ డిపాజిట్ లేదా రికరింగ్ డిపాజిట్ పథకాలలో పెట్టుబడి పెట్టవలసిందిగా మీ మిత్రులకు నచ్చజెప్పండి.

కమిషన్ సంపాదించండి

మీరు సమకూర్చే పొదుపు మీద 3% కమిషన్ మీరు సంపాదిస్తారు. అది ఎంత అన్నది మీ మీదే ఆధారపడుతుంది. అది పెద్ద మొత్తము ఎందుకు కాకూడదు?

చిరిక వ్రాయండి

నేషనల్ సేవింగ్స్ కమిషనర్ పోస్టు బాక్స్ 96, నాగపూర్.

davp 75/188 Tel.

కెనరాబ్యాంకు కల్పిస్తున్న మరియొక ప్రయోజనం— ప్రత్యేకంగా సామాన్యుల కోసం.

ఎన్నటికీ అంతములేని నెలసరి ఆదాయము-ఇప్పుడు ద్విగుణీకృతమైన హామీతో

Sista'a-CB-657/75 Tel

ఎల్.ఐ.సి. మరియు కెనరా బ్యాంకు జతగా గూడి ఇప్పుడు మా సాటిలేని నిరంతర డిపాజిటు స్కీము అదనపు కర్చు లేకనే మీకు లైఫ్ ఇన్సూరెన్సు రక్షణను గూడా కల్పిస్తుంది.

నిరంతర—ఎన్నటికీ అంతము లేనిది
మా నిరంతర డిపాజిటు స్కీము క్రింద మీరు ప్రతి నెల నిర్ణీత మొత్తములో చెల్లిస్తారు— 84 నెలల పాటు నడుస్తుంది. 86వ నెలలనుంచి ప్రతి నెల అదే మొత్తమును మేము మీకు మరియు మీ తదనంతరము మీ వారసునకు ఎల్లప్పుడూ చెల్లించగలము.

మరణము సంభవించినప్పటికి రక్షణ
మీరు 18—48 మధ్య వయస్సులో, ఆరోగ్యవంతముగా వున్నట్లయితే, మేము ఇప్పుడు మీకు లైఫ్ ఇన్సూరెన్సు రక్షణను ఎల్.ఐ.సి. వారితో గల ప్రత్యేకమైన వీర్పాటు ద్వారా కల్పిస్తున్నాము. మీ డిపాజిట్లు పూర్తిగా కాకముందు మరణప్రమాదత్తు మీకు మరణము సంభవించినచో, చెల్లింపబడని వాయిదా మొత్తములన్నీ ఒక్క వాయిదా మొత్తం రూ. 100/- వరకు రక్షింపబడగలవు. మీనుంచి మాకు అవసరమైనది విమంతే మీకు మంచి ఆరోగ్యము కలిగియున్నట్లు ప్రకటనయే. మీపై ఆధారపడిన వ్యక్తులు గూడా ఈ నిరంతర డిపాజిటు స్కీము పూర్తి ప్రయోజనములు పొందగలరు. మీరు స్కీములో చేరిన రెండు సంవత్సరముల తదుపరినుంచి ఎల్.ఐ.సి. రక్షణ అమలులోనికి వస్తుంది. ప్రమాదము వలన మరణము సంభవించినచో తక్షణమే రక్షణ లభిస్తుంది.

సాటిలేని ప్రయోజనపు జంట
మా నిరంతర డిపాజిటు మాత్రమే మీకు ఈ సాటిలేని ప్రయోజనపు జంటను సమకూర్చగలదు—పొదుపుగల క్రమమైన ఆదాయం మరియు ఒక ఉచితమైన లైఫ్ ఇన్సూరెన్సు.

కొంతకాలం కొంచెం అదా— మీకు ఎల్లప్పుడూ క్రమమైన ఆదాయము ఇస్తుంది.

కెనరా బ్యాంక్
హెడ్ ఆఫీసు: బెంగుళూరు 560 002.
విశ్వాసం సేవ— సేవ కోసం విశ్వాసం.

కెనరా బ్యాంకు ఈ స్కీమును నేడు ప్రవేశపెట్టుట ఆనందదాయకమైనది! నేడు మాకు చిరస్మరణీయమైన రోజు— మా వ్యవస్థాపకదినం మరియు మన ప్రధానమంత్రి జన్మ దినం!

గంటల పంచాంగం

శ్రీ రాక్షసనామ సం. కార్తీక బహుళ పాడ్యమి బుధవారం

1975వ సం. నవంబరు 19 బుధవారం
బుధః బహుళపాడ్యమిః తె. 4.54, కృత్తిక : సా. 6.28, శేషవర్జ్యం : ఉ. 7.21 వరకు.

1975వ సం.నవంబరు 20 గురువారం :
గురుః బహుళ విదియ: తె. 5.52, రోహిణి : రా. 7.41, వర్జ్యం : ప. 11.17 మొదలు 12.58 వరకు— రాత్రి 1.27 మొదలు 3.06 వరకు

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నెరవర యప్రియము తనవనంబున కగు దా
నొరులకు నవి సేయకుమికి
వరియాణము పరమధర్మవథము కౌరవా
(మహాభారతము)

శ్రీ రాక్షసనామ సం. కార్తీక బహుళ పాడ్యమి బుధవారం

రాజధానిలో ప్రధాని

—:o:—

ఆంధ్రప్రదేశ్ రాజధానిలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధికి ప్రజలు చాలా ఘనమయిన స్వాగతం యిచ్చారు. అధికారులు, అధికారంలో ఉన్నవారు శక్తి వంచన లేకుండా ప్రధానమంత్రికి స్వాగతం చెప్పటానికి తగిన ఏర్పాట్లు చేసే ప్రజలు తండోపతండాలుగా ఆమె బసకి వెళ్ళారు.

సోమవారం హైదరాబాదు నగరంకిట్టుగా పోయిందనగచ్చు శ్రీమతి గాంధి జనం తమపట్ల చూపిన అభిమానాలని గుర్తించి ఆంధ్రప్రదేశ్‌లో ఉండేవారి క్షేమాభిలాషని పొగిడారు. తమ ఉపన్యాసంలో ప్రధానమంత్రి వ్యక్తిగతంగా (త్యాని) గురించి చెప్పారు. అది దేశంయొక్క అభివృద్ధికి అవరోధం కారాదని ఆమె అన్నారు అత్యవసర పరిస్థితి సందర్భంలో తీసుకొనబడుతున్న చర్యల కొన్నిటిని సమర్థిస్తూ ఇది దూరపు చూపుతో చేసినట్లు ఆమెవివరించారు. ఇరవయిసూత్రాల పథకం ధనికులు, భూస్వాములకి ముప్పు తెచ్చేదిగా ఉందని అనుకొనబడుతోందని, ఎవరియినా దెబ్బ తియ్యాలని తమ కోరిక కాదని ఆమె అన్నారు. ప్రజాస్వామ్యం అంటే కొందరు గొంతుక ఎత్తి మాట్లాడితే అధిక సంఖ్యాకులు ఊరుకొనటం కాదని ప్రధానమంత్రి తమ ఉపన్యాసంలో చెప్పారు. క్రమశిక్షణ లేకపోవటంవలన వచ్చే బాధలని ఆమె వివరించారు. ఉద్యోగులు నిరాశతికి అలవడితే, విద్యార్థులకి చదువుమీద శ్రద్ధతగ్గి దనిశ్రీమతి గాంధి అన్నారు. మహిళల సభలో శ్రీమతి గాంధి పాత, కొత్త పద్ధతులలో మంచిని గహించి కాలానికి అనుగుణంగా నడుచుకొనవలసిందిగా తోటి ఆడవారికి హితబోధ చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేకంగా తొంభయి కోట్ల రూపాయల సహాయం యివ్వనున్నట్లుగా చెప్పడంచారు. భారతదేశం నలటివెనుక నడిచిన దేశంలో హీనావస్థలుగా పిలువబడుతున్న వారి సంఖ్యకి కొదువ ఉండదు. దేశాన్ని పాలించే బాధ్యతని తీసుకున్నవారు వీరికోసమే ఎక్కువగా కృషిచేస్తున్నారని గట్టిగా చెబుతున్నారు. నుకకు మొత్తం మీద మంచి ఎక్కువగా జరుగుతుందని ఎదురు చూడాలి.

క్షయవ్యాధికి గుణమిచ్చే చికిత్సా పద్ధతులు: మదనపల్లి పరిశోధనలు

క్షయ వ్యాధి తెలుసు దశాబ్దాల ప్రజల ఒక భయంకరమైన మారణ వ్యాధి క్రింద లెక్క. కాగా ఇప్పుడు దీన్ని ఒక సాధారణ వ్యాధిగా పరిగణిస్తున్నారు.

మదనపల్లి టి. బి. శానటోరియమ్ దేశంలో ప్రసిద్ధిగాంచినట్టిది. క్షయ వ్యాధి పరిశోధన, చికిత్సా విషయాలలో ఇది ప్రముఖ భూమిక నిర్వహిస్తున్నది. ఈ శానటోరియమ్ స్థాపించి అరవై సంవత్సరాలైంది. ఇక్కడి క్షయ వ్యాధి పరిశోధన కేంద్రాన్ని 1950లో స్థాపించారు.

దేవిస్ క్షయ వ్యాధి నిపుణుడగు డాక్టర్ జె. ప్రేమాచెల్లయ్ నాయకత్వాన, ఆంధ్రప్రదేశ్‌లో విస్తృతంగా ఉన్న టి. బి. మెనేజ్ (క్రిమి) లక్షణాలనుతెల్సుకొనడానికి విస్తృత పరిశోధనలు జరిపారు.

భాస్కరన్ తామస్

బి. సి. జి. టీకా మందులోని క్షయ నిరోధక శక్తిని కూడా పరిశీలించటం జరిగింది.

అమెరికా ప్రభుత్వ ప్రజారోగ్య శాఖ వారు ఈ కృషికి 1964లో పి. ఎల్. 480 నిధుల నుంచి 19 లక్షల రూపాయల విరాళమిచ్చారు.

బి. సి. జి. టీకా మందును ఇచ్చిన ప్రైంచి పరిశోధకులు 1906లో కనిపెట్టారు. 1948లో భారతప్రభుత్వం దీన్ని ఇండియాలో ప్రవేశపెట్టింది. ఈ టీకా మందు ఘాటుకి స్థానిక ప్రజలు తట్టుకోగలరో లేదో పరిశీలించవలసిందిగా మదనపల్లి శానటోరియమ్ వారిని భారత ప్రభుత్వం కోరింది.

బి. సి. జి. పరీక్షలను 21,000 మందికి జరిపారు. వీరిలో 10,000 మందికి క్షయ వ్యాధి ఉన్నట్లు తేలింది. మిగతా 11,000 మందికి క్షయ లక్షణాలు కనపడలేదు. ఈ 11,000 మందిలో 5,000 మందికి బి. సి. జి. టీకాలు వేశారు. తరువాత అయిదేళ్లలో ఈ టీకాలు వేయించుకున్నవారిలో ఒక్కరికి కూడా టి. బి. సోకలేదు. టీకాలు వేయనివారిలో ఈ వ్యాధి కనపడింది.

అయితే, ఈ అయిదేళ్ల తరువాత టీకాలు వేయించుకున్నవారిలో కూడా ఈ వ్యాధి కనపడింది. కనుక బి. సి. జి. టీకాలు క్షయ వ్యాధిని తగ్గించడానికి తోడ్పడినట్లు మదనపల్లి సర్వే బృందం నిరూపించిందని డాక్టర్ మోలర్ అన్నారు.

మదనపల్లి పరిశోధకులు టి. బి. రోగులపై ఆధునిక ఆవుషధాల ప్రభావాన్ని తెలుసుకోటానికి ఈ పరిశీలన దోహదకారి అయింది. రోగులు అనుపత్రులలో చేరవలసిన పనిలేకుండా ఇళ్ల దగ్గరనే ఉండి ఈ మందులతో చికిత్స చేయించుకొనేట్లు చేయాలని వీరి ఉద్దేశం.

"ఇండియాలో అనుపత్రులలో 35,000 మొదలు 40,000 దాకా మాత్రమే క్షయ రోగులకు పడకలు ఉన్నాయి. దేశంలోని ఇరవై, ముప్పై లక్షల మంది క్షయ రోగులకు ఇవి ఏపాటి! (ప్రతి వెయ్యి మంది జనాభాలు ఇద్దరు మొదలు అయిదుగురు దాకా క్షయ రోగులున్నారని అంచనా). కనుక ఇళ్లలోనే ఉండి చికిత్స చేయించుకొనే పద్ధతి ఎంతయినా అవసరం అన్నారు" డా. మోలర్.

"ఇండియాలో ప్రప్రథమంగా టి. బి. పరిశోధన ప్రారంభమయింది. మదనపల్లి కేంద్రంలోనే ఈ వ్యాధి విషయంలో ఇంకా ఎంతో పరిశోధన చేయవలసి ఉన్నదీ మేమే చెప్పామనుకుంటున్నాము" అని అన్నారాయన.



మదనపల్లి టి. బి. శానిటోరియం పరిశోధన కేంద్రం అధిపతి డా. జె. ప్రేమాచెల్లయ్ పరిశోధనా కేంద్రం అసిస్టెంట్, టి.బి. మైక్రోబాక్టీరియా కల్చర్‌ను తనిఖీచేస్తున్న దృశ్యం.

అశోకస్తంభాలు ఆయన ఆజ్ఞపై వెలసినవికావు: బ్రిటిష్ విద్వాంసుని వ్యాఖ్య

న్యూఢిల్లీ, నవంబరు 18: అశోక చక్రవర్తి (క్రీ.పూ. 273—232)కి సంబంధించినవిగా భావించబడుతున్న అశోక స్తంభాలు ఆ చక్రవర్తి తన ధర్మ ప్రవచనానికై శాసనాలు చెక్కించి, స్వయంగా నెలకొల్పించినవి కావు.

లండన్‌లోని విక్టోరియా అండ్ ఆల్బర్ట్ మ్యూజియం ప్రాచ్య విషయాల విభాగం అధికారి శ్రీ జాన్ ఇర్విన్ నిన్న ఇక్కడ"భారతీయ శిల్పకళ మూలసూత్రాలపై "ఉపన్యసిస్తూ, సాంప్రదాయకంగా అశోకస్తంభాలని ప్రసిద్ధికెక్కిన అతి ప్రాచీనమైన భారతీయ స్తంభాలపై ఈ నూతన వ్యాఖ్యానం చేశారు.

భారత పురాతత్వశాఖ, జాతీయ మ్యూజియం సమిష్టిగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని శ్రీ ఇర్విన్ భారతీయ శిల్పకళపై పరంపరగా ఏడు ఉపన్యాసాలు చేస్తారు.

ఈ స్తంభాలన్నీ అశోకచక్రవర్తి ఆజ్ఞపై నెలకొల్పబడ్డాయని గత వంద సంవత్సరాలలో పలువురు ప్రముఖ పాశ్చాత్య విద్వాంసులు చేస్తూ వచ్చిన వాదాన్ని శ్రీ ఇర్విన్ తిరస్కరిస్తూ "వీటి చరిత్రకు కీలకం, విశ్వానికి స్తంభం ఇరువైపులనుంటిది అన్న మతంలో ఉన్నది" అని చెప్పారు.

"ఈ మతం ప్రాచీన కాలంలో దాదాపు ప్రపంచవ్యాప్తంగా ఉండేది. మానవుని తొలి నాటి మత సంబంధమైన అనుభూతిలో ఇది ప్రధానమైనది. అందువల్లనే అనంతరకాలంలో వచ్చిన మతాలన్నిటి పైన దాని ప్రభావం ఉన్నది. సాంప్రదాయకంగా అశోక స్తంభాలుగా పేర్కొనబడుతున్న ఈ స్తంభాల ఆ ప్రభావం కొనసాగిందనడానికి తార్కాణం" అని ఆయన వివరించారు.

ఈ స్తంభాలు పారశీక— గ్రీసు నమూనాలలో రూపొందించబడ్డాయని విన్‌సెంట్ స్మిత్ మొదలుకుని సర్ మోర్టిమెర్ వీలర్ వరకు ప్రముఖ పాశ్చాత్య విద్వాంసులు ప్రతిపాదిస్తూ వచ్చిన సిద్ధాంతాన్ని తాము ఆమోదించజాలమని శ్రీ ఇర్విన్ చెప్పారు.

ఇవి మత ప్రచారానికి ఉద్దేశించిన స్తంభాలనీ, రూపంలోనూ, రీతిలోనూ కూడా ఇవి భారతీయమైన వనీ శ్రీ ఇర్విన్ అన్నారు. వీటిలో చెక్కు స్తంభాలు అశోకునకు పూర్వ కాలానికి చెందినవేనని, ఇవి భారత దేశంలో స్మారక శిల్పకళకు నాందిని కాక, ఈ గడ్డమీదనే రూపొందిన మరింత ప్రాచీనమైన సంప్రదాయానికి పరాకాష్ఠను సూచిస్తున్నవని నిరూపించడానికి తగిన సాక్ష్యాధారాలను తాము ఈ ఉపన్యాస పరంపరలో అందిచేయగలమనీ తెలిపారు.

శ్రీనగర్‌కు వెళ్లే జాతీయ రహదారిలో ఉన్న అవంతిపురం వద్ద ఒక దేవాలయ శిథిలాలలో గ్రీకు శిల్పకళా ప్రభావం విస్పష్టంగా కనిపించిన విషయం తెలిసింది. అలెగ్జాండర్ చక్రవర్తి జైత్ర యాత్రల ఫలితంగా వ్యాపించిన ప్రాచీన నాగరికత తూర్పున ఇంతవరకు వ్యాపించిందన్న మాట.

గ్రీక్ నాగరికతకు ఖచ్చితమైన పరిహద్దు లేదని పాశ్చాత్య విద్వాంసుల అభిప్రాయం. ఉదాహరణకు గ్రీకు శిల్పరీతుల ప్రభావం భారత దేశంలో అలెగ్జాండర్ చక్రవర్తి అతీనంలో కొద్దికాలంలో ఉన్న ప్రాంతాలపైనే కాక, ఆయన అతీనంలోకి రాని ప్రాంతాల మీద కూడా ఉన్నది.

విజయవాడలో హత్య కేసు ఒకని అరెస్టు

విజయవాడ, నవంబరు 18 : ఈ నెల మూడవ తేదీన ఇక్కడ గాంధిబజారు ప్రాంతంలో జరిగిన ఒక హత్య సందర్భంగా అలవేల వీరేశ్వరరావు అనే వ్యక్తిని విజయవాడ పోలీసులు అరెస్టు చేశారు. ఇతని వయస్సు 20 సంవత్సరాలు.

"హత్య చేయబడినవ్యక్తి తెనాలి తాలూకా కుచేలపాడు గ్రామ నివాసి అయిన తాడికొండ వెంకటప్పయ్య అని కనుగొనబడింది.

పోలీసులు ఇ. పి. సి. 302 సెక్షన్ క్రింద కేసు నమోదు చేశారు.

ఈ హత్య సందర్భంగా గాజుల వెంకటప్పయ్య ఎస్. వి. రాఘవయ్య అనే ఇద్దరి వ్యక్తులకోసం పోలీసులు గాలిస్తున్నారు.

అజ్మీర్, నవంబరు18: కార్తీక పూర్ణిమ సందర్భంలో నేడిచ్చట పవిత్రమైనపుష్కర సరస్సులో స్త్రీలు— పిల్లలు దాదాపు లక్ష మంది పుణ్యస్నానాలు చేశారు. ఈ సందర్భంలోనే ఇక్కడ పెద్ద పశువుల సంత కూడా ఏర్పాటు చేశారు.

వెండి, బంగారం ధరలు

నవంబరు 18

హైదరాబాద్ మార్కెట్	
వెండి 1 కిలో రు.	1190 00
„ 10 గ్రాములు రు.	12.25
బంగారం 1 తులం రు.	625.00

ఇదీ సంగతి

కేవీరామలక్ష్మి

నిర్లక్ష్యంచేసిన కట్టు సమస్య

కుంటిన్ నాయర్ ఒక వ్యాసం రాస్తూ పోయిన కథలాంటి నిజకథ రాశాడు. అదొక అమ్మాయి విషాద గాథ. 'తగిన కట్టుం' తీసుకు రాలేదని ఆమెని దారుణంగా బాధలు పెట్టి, హింసకంగా చిత్రహింసకు గురిచేసి చివరికి భర్త యింటినుంచి తరిమివేశారు. పెళ్లికి ముందేగోడవా లేదు. అంతా బాగానే వుంది. వాళ్లేం అడగనూ లేదు. తరువాత అడుగుతామని చెప్పనూ లేదట. 'నీవానికి మాకు కట్టుం లేశే లేదు' అన్నారట మగపెళ్లివారు. కాని పెళ్ళి తరువాత పరిస్థితులు మారాయి. పిల్ల తండ్రిని పిలిపించారు. 'మీ పెట్టుబళ్లు' మా స్తోమతికి తగినవి కావు— అంటూ ఆ లోట్లు ఏమిటయ్యా అంటే— పెట్టిన వీరలు నాసి రకంవి, సగటన్నీ పాతవే, దుప్పట్లు తగినన్ని లేవు. తివాసీలు మంచివి కాదు, టీ సెట్లకి కావలసినన్ని చెంచాలు లేవు, తంగడలకి తగినన్ని కవర్లు లేవు, యిచ్చిన తువ్వాళ్లు బాగులేవు, అత్తగారికిచ్చిన చీరకి అంచుసప్పలేదు.... బాగుంది కదూ. యింతే కాదుట— 'మీరిచ్చిన ముష్టి కట్నం— మా సరువుతగ్గించేసింది. చుట్టపక్కాలు మమ్మల్ని చూసి నవ్వుకుంటున్నారు' కన్నతండ్రి యీ బాధ పడలేక 'అయ్యా తప్పయి పోయింది. యీ లోట్లు సరిదిద్దుతాను' అంటూ ప్రాధేయపడి దిద్దడం ప్రారంభించిన కొద్దీ యీ 'లోట్లు' హనుమంతుడి వారి తోకలా పెరిగిపోయి చివరికి 'సంతై రోజుల్లో మీరన్నీ సవ్యంగా చేయక పోతే— కుదరద'న్నారట. 'మా నాన్నగారి కోర్కెలని గౌరవించండి. వస్తున్నించండి' అన్నాడట ఆ తండ్రికి తగ్గకొడుకు. సంతై రోజుల గడువు ముగిసింది. అమ్మాయినింటికి పంపేసి కోర్టులో జుడిషియల్ సెపరేషన్‌కి పడేశారట.

ఈ కథ.... ఎప్పుడూ వినబడుతున్న కథల్లాగే అనిపిస్తుంది కదూ! కాని దీనివెనుక బాధ్యత గల వ్యక్తుల ప్రమేయం వుందనీ— యీ సంగతి సంఘ సేవికలే కాదు, అంతర్జాతీయ మా మహిళా సంవత్సరం అంటున్న ఆడవారంతా గ్రహించాలనీ హెచ్చరించాడా వ్యాసకర్త.

బాధ్యతలెరుగని పల్లెటి వారు కాదు, చట్టం తెలియని మూర్కులు కాదు— యిలా ప్రవర్తించినది. ఢిల్లీలో— ప్రభుత్వోద్యోగి చేసిన నిర్వాకం యిదని తెలిస్తే మీ పుంది మీకు?

ఇదొక ఉదాహరణ. కాని యిలాంటి సంఘటనలు లక్షలు జరుగుతున్నాయి. ముక్కు పచ్చలారని కన్నె పడుచులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని యిప్పుడే కూపీలు తీస్తున్నారు. పేపరెడుకి ఏదో దారుణ హింస కాండ వుందని అంచేత— ఏ చిన్న వయస్సు కోడలు చని పోయినా తప్పకుండా చేసి తీరాలని ప్రభుత్వం శాసించింది.

న్యూఢిల్లీ కమిటీ వారి రిపోర్టులో— "బి. ఏ. ఎస్., బి. ఎస్. ఎస్. శాఖలవారు బరిస్టా, టీచర్, ఉత్తరప్రదేశ్, పంజాబు వంటి రాష్ట్రాలలో చాలా ఉన్నత కుటుంబాల నుంచి వచ్చిన వారే. వో లక్షను తక్కువ కాని కట్నం కానుకలను సులభంగా పొందకలవారే. తమిళనాడులో రవ్వలదుద్దులు— తప్పనిసరి అయితే ఆంధ్రలో కమ్మ, రెడ్డి మొదలయిన వారిలో పాలం కట్నం తప్పనిసరి. మహారాష్ట్రలో ఉండడానికి కొంప ముఖ్యం అయితే పంజాబ్‌లో కారు యిచ్చి తీరాలట. అంతే కాదు, ఫ్రిజిడయిర్, రేడియోగ్రామ్, టి. వి.— అన్నీ కట్నంలో భాగాలే. ముస్లిములలో యిదివరకు ఈ కట్నం గొడవ లేదేమో. కాని యిప్పుడు 'ఫ్రెంచా దోరా'ల క్రింద, పెళ్ళి కొడుకు డ్రస్సు కోసం అంటూ చాలా కట్నం పెంచుతున్నారు. నిజం చెప్పాలంటే దేశం మొత్తం మీద యీ కట్నం విషయంలో—పద్ధతులు వేరు గాని— ధ్యేయం ఒకటే— ఎంత వీలైతే అంత రాబట్టడం! లెక్క చెప్పక్కర లేని డబ్బు యీ బాధ పెంచుతూంది. కాని ఏం లాభం? తన కుమార్తెకు 'సంబంధ'వాడు కావాలనుకున్న తండ్రి 'పాటీ' పడి పెళ్లి మార్కెట్‌లో లాభసాటిగా వేలం పెంచుతూనే వున్నాడు.

పద్నాలుగేళ్లుగా వుంది కట్న నిషేధ చట్టం. కాని అది పూర్తిగా అవజయం పొందిన సంగతి అందరికీ తెలుసు. యిప్పటి దాకా యీ చట్టం కింద వచ్చిన కేసులు లేవన్నా— అబద్ధం కాదు.

కట్నం పుచ్చుకోడం నేరం చేసినా లాభం ఏమిటి? కట్నం పుచ్చుకుంటే పోలీసుని పిలుస్తారా? కోర్టుకెక్కుతారా? అవేం జరగవనే— కుంటిన్ నాయర్ పై కథ చెప్పినట్టుంది. యువన్నీ రోగం కుదిరితే— సూకరించే చిట్కాలు మాత్రమే. కాని సాంఘికప్రవృత్తి మారక పోతే ఎన్ని చిట్కాలు తెలిసి ప్రయోజనం శూన్యం. కట్నం యిచ్చీ పుచ్చుకునే వారిని బహిష్కరించడం, పిల్లలే కట్నానికి తిరగబడ్డం— చేయాలి. చదువీ దారుణాన్ని అరికట్టలేక పోయింది. నిజానికి చదువుకున్న వాళ్లే యీ కళంకం పిగ్గు లేకుండా కొనసాగిస్తున్నారేమో అనిపిస్తూంది. ఆర్థికంగా ఆధారం వుంటే— ఆడపిల్లలు అత్తింటి ఆగడాల్ని తట్టుకో కలరేమో— కాని అది సాధ్యమయేదాకా— యీ "నిద్రమాత్రలు" సంఘాన్ని అంకుశం పెట్టి పొడుస్తూనే వుండాలి. తెలిసిన అవినీతిని అరికట్టలేని సంఘం—నిజంగా నిద్రమాత్రలు కాదా?

"కానుక"

ఆర్యా, మన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జన్మదిన సందర్భమున

ఒక నారి ప్రేమగింది—
ఒక నారి సాగింది —
ఉభయులకు 'ధర్మమే'
ఒన్న ఆధారమై —
పల్లెటూరికి శోభ
వంచాయతీ సంస్థ —
పరవళ్లు త్రొక్కింది
భంగిమలు కురికింది. —ఒక..

'బ్రతుకు జీవుడ', యుంచు
బైటపడి, యాథార్థ్య
భాగ్యమును చూపించి,
పన్ను గట్టని వాడు— ఒక..

దొంగ వర్తకుడొకడు
బంగారమును దాచి,
పాంగిపోయిన వాడు—
లొంగి పోయెను వచ్చి—

గజ్జెలందెలు ఘల్లు
ఘల్లనుచు ప్రేమగంగ,
గ్రామీందిరా హాస
గతులు పల్కెను నేడు — ఒక..

బస్తీల ఆస్తులకు
పరిమితుల్ ఘటియించి—
ఉస్తయ్యై, నూరేండ్లు
సాగాలి, ఇందిరయె—ఒక..

వనిలాల రామమూర్తి బి.ఏ. తెలుగు పండిట్, పి. వి. ఆర్. ఎం. హైస్కూలు, ఒంగోలు.

పోస్టుబాక్సుమార్పు

ఆర్యా! ఆంధ్రమహిళా సభలో స్త్రీల పోస్టు ఆఫీసు తెరిచినారు. కనుక ఆంధ్ర మహిళా సభ వాయువ్య మూలనున్న పోస్టు బాక్సును వివేకానంద కాలేజి దగ్గరకు మారిస్తే ఈ పోస్టుబాక్సు వలన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, విజ్ఞానపురి, విద్యానగర్ వాసులకు ఎక్కువగా ఉపయోగపడును.

—నల్లెళ్ల సత్యనారాయణరెడ్డి, బి, 6, ఎస్ 4, విజ్ఞానపురి, హైదరాబాద్ —500044.

మద్యనిషేధం అమలు జరుపాలి

ఆర్యా, ప్రధాని శ్రీమతి గాంధి ప్రకటించిన ద్వాదశ సూత్ర మద్యనిషేధమును అమలు పరచినచో తమకు 350 రూపాయల కోట్ల నష్టము వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాలు మద్యనిషేధము చేయుటకు నిరాకరించినట్లు వార్తలు ప్రకటించుచున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు మద్యనిషేధము వలన తమకు వచ్చు నష్టమును ద్రవ్య రూపములో లెక్క వేయుట చాల బాధకరమైన విషయము. దేశములో సిద్ధము సేవించి అప్పుడప్పుడు ప్రజలు మరణించుట కూడ జరుగుచున్నది. మద్యపానము వల్ల దేశములో బీద కుటుంబములలో సమస్యలు తలయెత్తుటయే గాక ఆర్థికంగా వెనుకబడుతున్నవి. దేశ ప్రజలు ఆర్థికంగా దెబ్బతినడమంటే దేశమే ఆర్థికంగా దెబ్బతిన్నట్లు. మద్యపానము వల్ల ఇంకా అనేక కష్టములున్నందువలన రాష్ట్ర ప్రభుత్వాలు మద్యనిషేధము వల్ల తమకు వచ్చే ఆదాయము తగ్గుతుందని ఆలోచించక వెంటనే మద్య నిషేధమును అమలు పరచాలి.

కె. సుబ్రమణ్యము. మొదటిబి.కాం. ఎస్. డి. జి. ఎస్. కళాశాల, హిందూపురము, ఆ. జి.

జయంపు సమస్యలు

ఆర్యా! మా వూరికి వెంబోదులకాలువ వస్తే, ప్రతిసంవత్సరమూ పంటలుపండే అవకాశం వున్నది. ఆ పని చేయక పర్యాధారం కోసం ఎదురు చూడటంలో 2, 3 సంవత్సరాల నుండి కరువు అనుభవిస్తున్నాము.

వూరికి పశ్చిమ వైపున మధ్య రైల్వే స్టేషన్ వుంది. ప్రక్క గ్రామాలకూడా ఆ రైల్వేలైన్ దాటి వూళ్లకి వచ్చి పోతూ వుంటారు. ఎప్పుడూ గూడ్సు ట్రయిన్స్ ఆ లైన్‌మీద అడ్డంగా నిలిచివుంటాయి. ఈ మధ్య వారం, పది రోజులపాటు ఇద్దరు కుర్రవాళ్ళు అలా లైన్ దాటుతూ,,... నిలిచివున్న గూడ్సు క్రిందగా దూరివాడంలో, ఆ గూడ్సు అనుకోకుండా కదలటంతో చనిపోయారు. రావున హరిజన వాడనూ. వూరిని కలుపుదామా అక్కడ ఒక చిన్న నోవర్‌బ్రిడ్జిని కట్టటం ఎంతైనా అవసరం.

టెలిగ్రాఫ్ మా వూరికి శాంక్షన్ అయింది 1973 లో. కాని ఇంతవరకు దాని అతీగతీ లేదు. టెలిగ్రాములు మామూలు టపాలో అందుకోవటం చాలా ఆలస్యం అవుతూ వస్తుంది.

అలాగే వూళ్లో టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి వున్నా.....రైల్వే స్టేషన్‌కు ఫోన్ శాంక్షన్ కావటానికి సంవత్సరాలు పడుతున్నది.

సి.హెచ్. కృష్ణయ్య బి.యస్సీ,బి.ఇడి. జయంపు—524131

బందరునుండి కైకలూరుకు బస్సు మార్గం

ఆర్యా! రోడ్డుమార్గాలున్న ప్రాంతాలకు బస్సు సౌకర్యం గూడా అనుగుణంగా వుండటం అవసరం. ఇటీవల కోరుకొల్లు నుండి కొత్తపల్లికి, చేపూరుకు మెటల్ రోడ్డు వేయబడి మోటారు వాహనముల రాక పోకలకు వీలుగావున్నది. గానీ ఈ మార్గములందలి గ్రామస్థులు జిల్లా కేంద్రమైన మచిలీపట్నమునకు నేరుగా బస్సులో వచ్చుటకు వీలుగా లేదు. చేపూరు వద్ద గాని, కొత్తపల్లి వద్దగాని బస్సు మారవలసి యుండుటచే గంటలతరబడి వేచి యుండవలసి వస్తున్నది. గనుక ఈ అసౌకర్యమును ఆర్. టి. సి. అధికారులు గమనించి మచిలీపట్నం నుండి కొత్తపల్లి, ప్రొద్దువాక, కోరుకొల్లు మీదుగాకైకలూరు (తాలూకా కేంద్రము) కు బస్సు సౌకర్యం కలిగిలిచినయెడల పది గ్రామములకు జిల్లా కేంద్రము నుండి తాలూకా కేంద్రము వరకు ప్రయాణ సౌకర్యం నేరుగా కలుగునని మనవి.

—'ఆచార్యశ్రీ'అడివి శివరావు, 11/48 చమ్మనగిరి పేట, మచిలీపట్నం.

రోడ్డుపై గడ్డివాములు

ఆర్యా! ఈ మధ్య పశ్చిమ గోదావరి జిల్లాలో ఎక్కడ చూసిన మెయిన్‌రూట్లు గల రోడ్లపై పెద్ద ఎత్తున గడ్డివాములు ఆరబెట్టుటవలన వాహనాలు నడుపుటకు వీలువడక, కాస్త చోట్ల చెడిపోవటం జరుగుచున్నది. కనీసం రహదారికి దూరం లేకుండా గడ్డివి వరచుచున్నారు. దీనివలన వివిధ వాహనాలు మార్గ ప్రయాణం చేయువారు చాలా ఆవస్థలు పడుచున్నారు.

— ఎస్. వెంకట్‌బాబు, నివాసరం— 534245.

కుటుంబ నియంత్రణ

ఆర్యా! సింగరేణి కాలరీస్, బారన్ పావర్ ఎలక్ట్రికల్స్ వంటి సంస్థలు నిర్వహించినట్లే ప్రతికర్మాగారమూ కుటుంబ నియంత్రణ కోసం ప్రోత్సాహక పథకాలని రూపొందించాలి. ఈ విధంగా ఈ పథకము మరింత విజయవంతం కావచ్చు.

—ఇ. నారాయణ, 13/731, మిట్టెవాడ, వరంగల్.

చదువరుల లేఖలు

పోస్టు బాక్సును వివేకానంద కాలేజి దగ్గరకు మారిస్తే ఈ పోస్టుబాక్సు వలన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, విజ్ఞానపురి, విద్యానగర్ వాసులకు ఎక్కువగా ఉపయోగపడును.

—నల్లెళ్ల సత్యనారాయణరెడ్డి, బి, 6, ఎస్ 4, విజ్ఞానపురి, హైదరాబాద్ —500044.

మద్యనిషేధం అమలు జరుపాలి

ఆర్యా, ప్రధాని శ్రీమతి గాంధి ప్రకటించిన ద్వాదశ సూత్ర మద్యనిషేధమును అమలు పరచినచో తమకు 350 రూపాయల కోట్ల నష్టము వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాలు మద్యనిషేధము చేయుటకు నిరాకరించినట్లు వార్తలు ప్రకటించుచున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు మద్యనిషేధము వలన తమకు వచ్చు నష్టమును ద్రవ్య రూపములో లెక్క వేయుట చాల బాధకరమైన విషయము. దేశములో సిద్ధము సేవించి అప్పుడప్పుడు ప్రజలు మరణించుట కూడ జరుగుచున్నది. మద్యపానము వల్ల దేశములో బీద కుటుంబములలో సమస్యలు తలయెత్తుటయే గాక ఆర్థికంగా వెనుకబడుతున్నవి. దేశ ప్రజలు ఆర్థికంగా దెబ్బతినడమంటే దేశమే ఆర్థికంగా దెబ్బతిన్నట్లు. మద్యపానము వల్ల ఇంకా అనేక కష్టములున్నందువలన రాష్ట్ర ప్రభుత్వాలు మద్యనిషేధము వల్ల తమకు వచ్చే ఆదాయము తగ్గుతుందని ఆలోచించక వెంటనే మద్య నిషేధమును అమలు పరచాలి.

కె. సుబ్రమణ్యము. మొదటిబి.కాం. ఎస్. డి. జి. ఎస్. కళాశాల, హిందూపురము, ఆ. జి.

జయంపు సమస్యలు

ఆర్యా! మా వూరికి వెంబోదులకాలువ వస్తే, ప్రతిసంవత్సరమూ పంటలుపండే అవకాశం వున్నది. ఆ పని చేయక పర్యాధారం కోసం ఎదురు చూడటంలో 2, 3 సంవత్సరాల నుండి కరువు అనుభవిస్తున్నాము.

వూరికి పశ్చిమ వైపున మధ్య రైల్వే స్టేషన్ వుంది. ప్రక్క గ్రామస్థులుకూడా ఆ రైల్వేలైన్ దాటి వూళ్లకి వచ్చి పోతూ వుంటారు. ఎప్పుడూ గూడ్సు ట్రయిన్స్ ఆ లైన్‌మీద అడ్డంగా నిలిచివుంటాయి. ఈ మధ్య వారం, పది రోజులపాటు ఇద్దరు కుర్రవాళ్ళు అలా లైన్ దాటుతూ,,... నిలిచివున్న గూడ్సు క్రిందగా దూరివాడంలో, ఆ గూడ్సు అనుకోకుండా కదలటంతో చనిపోయారు. రావున హరిజన వాడనూ. వూరిని కలుపుదామా అక్కడ ఒక చిన్న నోవర్‌బ్రిడ్జిని కట్టటం ఎంతైనా అవసరం.

టెలిగ్రాఫ్ మా వూరికి శాంక్షన్ అయింది 1973 లో. కాని ఇంతవరకు దాని అతీగతీ లేదు. టెలిగ్రాములు మామూలు టపాలో అందుకోవటం చాలా ఆలస్యం అవుతూ వస్తుంది.

అలాగే వూళ్లో టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి వున్నా.....రైల్వే స్టేషన్‌కు ఫోన్ శాంక్షన్ కావటానికి సంవత్సరాలు పడుతున్నది.

సి.హెచ్. కృష్ణయ్య బి.యస్సీ,బి.ఇడి. జయంపు—524131

బందరునుండి కైకలూరుకు బస్సు మార్గం

ఆర్యా! రోడ్డుమార్గాలున్న ప్రాంతాలకు బస్సు సౌకర్యం గూడా అనుగుణంగా వుండటం అవసరం. ఇటీవల కోరుకొల్లు నుండి కొత్తపల్లికి, చేపూరుకు మెటల్ రోడ్డు వేయబడి మోటారు వాహనముల రాక పోకలకు వీలుగావున్నది. గానీ ఈ మార్గములందలి గ్రామస్థులు జిల్లా కేంద్రమైన మచిలీపట్నమునకు నేరుగా బస్సులో వచ్చుటకు వీలుగా లేదు. చేపూరు వద్ద గాని, కొత్తపల్లి వద్దగాని బస్సు మారవలసి యుండుటచే గంటలతరబడి వేచి యుండవలసి వస్తున్నది. గనుక ఈ అసౌకర్యమును ఆర్. టి. సి. అధికారులు గమనించి మచిలీపట్నం నుండి కొత్తపల్లి, ప్రొద్దువాక, కోరుకొల్లు మీదుగాకైకలూరు (తాలూకా కేంద్రము) కు బస్సు సౌకర్యం కలిగిలిచినయెడల పది గ్రామములకు జిల్లా కేంద్రము నుండి తాలూకా కేంద్రము వరకు ప్రయాణ సౌకర్యం నేరుగా కలుగునని మనవి.

—'ఆచార్యశ్రీ'అడివి శివరావు, 11/48 చమ్మనగిరి పేట, మచిలీపట్నం.

రోడ్డుపై గడ్డివాములు

ఆర్యా! ఈ మధ్య పశ్చిమ గోదావరి జిల్లాలో ఎక్కడ చూసిన మెయిన్‌రూట్లు గల రోడ

పంచాయతీల్లో అధికారుల జోక్యం తగ్గాలి: మంత్రి శ్రీ పాషా హితవు

వెస్టులేరు, నవంబరు 18 : పంచాయితీ రాజ్య వ్యవస్థపట్ల గ్రామస్థాయిలో ప్రజలకు స్వరాజ్యం లభించినది, బ్రిటిషు పంచాయితీలలో అధికారుల జోక్యం సరిపడదని, అప్పుడే గ్రామస్థులు మంచి నిజమైన స్వరాజ్యం రూపొందగలదని వ్యవసాయశాఖామంత్రి శ్రీ అహిమ్‌పాషా ఇక్కడ వెస్టులేరు పంచాయితీ సమితి పంచాయితీరాజ్య ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

కృష్ణాజిల్లాపరిషత్తు నిర్వాహక అధ్యక్షులు శ్రీ కొమరి క్రిష్ణ మూర్తయ్య అధ్యక్షతన జరిగిన సభలో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ అహిమ్‌పాషా పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ కె. భాస్కరరావు, స్థానిక గ్రంథాలయ అధ్యక్షులు శ్రీ కె. వి. సుబ్బారావు, శ్రీ ఎస్. మహబూబ్ త్రేష్ణి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, శ్రీ డి. రామారావు నిజయవాడ నాయకులు కూడా ప్రసంగించారు.

91 మందికి నివేశ స్థలాల పట్టాలను, 8 మందికి స్కెలిటర్లిచ్చుటకు, 5 మందికి కుట్టు మిషనులను, 78 మందికి ఆస్తుల పత్రాలను మంత్రి పంపిణీచేశారు.

తిరువూరు

మంత్రి శ్రీ అహిమ్‌పాషా తిరువూరులో పంచాయితీ సమితి పంచాయితీరాజ్య ఉత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ, జనాభిప్రాయాల అభివ్యక్తినిబట్టి సాంఘిక సంక్షేమ పథకాలను రూపొందించవలసి ఉంటుందన్నారు. భూసంస్కరణలు గట్టిగా అమలు జరిపినప్పుడు బలహీన వర్గాలు ఆర్థికంగాను, సాంఘికంగాను అభివృద్ధి కాగలవన్నారు.

శ్రీ పి. కోటేశ్వరరావు జిల్లా పరిషత్తు అధ్యక్షులు రెండేళ్ల కిందట పంచాయితీరాజ్య వ్యవస్థ రద్దుకు ప్రయత్నాలు జరిగినప్పుడు మన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు దూర దృష్టితో పంచాయితీరాజ్య వ్యవస్థను పునరుజ్జీవింపజేశారన్నారు. సమితి అధ్యక్షులు శ్రీ పసల వీరరాఘవరావు అభివందనములు తెలిపారు.

మాజీవీడు

ఇక్కడ పంచాయితీరాజ్య ఉత్సవాలకు మంత్రి శ్రీ అహిమ్‌పాషా ప్రారంభోత్సవం చేస్తూ, గ్రామీణుల రాజకీయ చైతన్యమేనని రాష్ట్ర అభివృద్ధి ఆధారమని పునరుద్ఘాటించారు. సమితి అధ్యక్షులు శ్రీ కె. రామమూర్తి కె. సోమవరప్పాడు సర్పంచ్ శ్రీ పి

మీరు చిరునవ్వుతో కానగలిగే ధరలుగల
సుధ ఆభరణములు
ధరించండి!
సుధగోల్డు కవరింగ్ ఇండస్ట్రీస్. REGD.
P.B.నెం 60. మచిలీపట్నం.1


సుఖ దాంపత్య జీవితం పొందండి
భారత ప్రఖ్యాత డా. రాయ్
(Govt. Regd. of Hyd. Bombay and Bhopal)
సెక్స్ స్పెషలిస్ట్‌తో సంప్రదించండి.
శుక్లపష్టము, శీఘ్రస్కలనము, నుఖవ్యాధులు, వీర్యము కత్యము, హస్తప్రయోగమువలన వరమాల బలహీనత, కోల్పోయిన యౌవ్వన జీవితము పొందండి.
సంప్రదించు వేళలు : ఉ. 8 నుండి మ. 1 వరకు, సా. 4 నుండి రాత్రి 9.30గం.వరకు
రాయ్ మెడికల్ హాల్
అంబేద్కర్ టాకీస్ ఎదుట, గాంధినగర్, విజయవాడ—3. ఫోన్: 74658.

అనుక్షణం చురుకుగా పనిచేసి మిమ్మల్ని మెప్పించే బ్యాటరీ

ఆంకో బ్యాటరీస్ లి.,
బెంగుళూరు
రీజనల్ ఆఫీసు:
మెయిల్ బిల్డింగ్, 201, మౌంట్‌రోడ్, మద్రాసు-600002
ఫోన్: 810221, Grams: 'AMCOBAT'

జెకోస్లావేకియా రక్షణమంత్రి జనరల్ మార్షిన్‌డిజుర్ ఆమంత్ర భారత్ సందర్శనకు వచ్చినప్పుడు పాలం విమానాశ్రయంలో భారత రక్షణ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్, రక్షణశాఖ ఉపమంత్రిని, త్రివిధ బలాధిపతులను పరిచయం చేస్తున్నప్పటి దృశ్యం.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నెహ్రూ 86వ జయంతిరోజు శాంతివనంలో మొక్కను నాటుతున్న దృశ్యం.

ప్రభుత్వ సంగీత కళాశాలల కృషి: మంత్రి అసంతృప్తి

కర్నూలు, నవంబరు 18: రకరకాల పాటల్నీ, పరికరాలనీ, మంచి తీరాలు చెల్లించి పడుతున్నప్పటికీ ఇంకా కూడా, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ సంగీత కళాశాలలు ఇంతవరకు జాతీయ ప్రసిద్ధి పొందిన సంగీత కళాకారుని తయారుచేయలేక పోయాయనీ, సృజనాత్మకమైన ఒకానొక విశేషాన్ని అయినా ఇంతవరకు పెంపొందించలేక పోయినవనీ రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి మొన్న వివరించారు.

స్థానిక శారదా సంగీత కళాశాల వార్షికోత్సవాల సభలో నిన్న మాట్లాడుతూ శ్రీ శ్రీరామమూర్తి, ఇంకా పరిమితమైన సిద్ధాంతీ, వసరులు మాత్రమే వున్న ప్రభుత్వ సంగీత కళాశాలలు మెరుగైన కృషి చేయగలిగాయని పేర్కొన్నారు.

ప్రభుత్వ సంగీత కళాశాలలు పనిచేస్తున్న తీరును గురించి, ప్రభుత్వం పరిశీలన జరుపగలదనీ, వాటి సామర్థ్యం మెరుగు పరచేందుకు చర్యలను తీసుకోగలదనీ ఆయన తెలియచేశారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ప్రతిభగల వారిని ప్రోత్సహించేందుకు వివిధ ప్రాంతాల్లో వార్షిక సంగీతోత్సవాలను నిర్వహించుటకు ప్రయత్నం జరుగగలదని మంత్రి పేర్కొన్నారు.

గ్రామీణ పోలీస్ స్టేషన్‌లకు వైర్‌లెస్ సౌకర్యం: వచ్చే 5 ఏళ్లలో ఏర్పాటు

జ్యాఫిల్డ్, నవంబరు 18: గ్రామీణ రాయలసీమ అయిదు సంవత్సరాలలో పూర్తిగా ప్రాంతాలలోని పోలీస్ స్టేషన్ అన్నింటికీ రేడియో వైర్‌లెస్ సదుపాయాలు ఏర్పడతాయి.

పోలీస్ రేడియో ఆఫీసర్ల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం జరిగింది. ఈ సమావేశం నేడిక్కడ ముగిసింది. దేశ జనభాలో అత్యధికులయిన గ్రామీణ ప్రజలకు, శాంతి భద్రతల రక్షణలో ఈ సదుపాయంవల్ల ఎంతో ప్రయోజనం ఒనగూడుతుంది.

మైక్రోవేవ్ పద్ధతిని, అత్యాధునికమైన టెలికమ్యూనికేషన్ పరికరాలను ప్రవేశపెట్టి కమ్యూనికేషన్ వ్యవస్థను ఆధునీకరించేయడానికి పథకాలు ఖరారయినాయి. ఈ పరికరాలు యివ్వడం పోలీస్ కర్మాగారాల్లో ఉత్పత్తి అవుతున్నాయి.

—o:o—

తమిళనాడు సరిహద్దుల్లో రేషనింగ్ ఏర్పాటు

మద్రాసు, నవంబరు 18: తమిళనాడు నుండి ఆంధ్రరాష్ట్రం వెళ్లవలసిన సరిహద్దుల్లో నవంబరు 15 నుండి మాలుగు చోటు ఒక్కొక్కటి రేషనింగ్ కార్యాలయం పెట్టడం జరిగింది. వెళ్లే వాళ్లు నవంబరు 20 వ తేదీకు ముందే సమావేశమై వస్తారు.

ఆహార మంత్రి శ్రీ మాధవన్ ఈ విషయమై మాట్లాడుతూ ఇప్పటికే ఇవ్వబడిన సరుకులు కాకుండా ఇంకా సరుకు కావలసి వస్తుందని ఆశిస్తున్నారు. ఆ సరుకు కూడా సరఫరా చేయడానికి ప్రయత్నిస్తామని ఆయన అన్నారు.

—o:o—

జగ్గయ్యపేట సూపర్ బజార్

జగ్గయ్యపేట, నవంబరు 18: ఇక్కడి మహిళల సూపర్ బజారును గ్రామీణ పరిశ్రమల శాఖ డైరెక్టర్ శ్రీ కె. రాజారావు ఆధ్వర్యంలో, శ్రీ కట్టమూరి రామారావు ఉపాధ్యక్షులుగా ఏర్పాటు చేశారు. శ్రీయుతులు దాచెర్ల వెంకటేశ్వర్లు, పోలుగంటి బాలసుబ్రహ్మణ్యం చిన్న, పెద్దవెంకటేశ్వర్లు, వారెడ్డి పుణ్యశ్రీ, పసుపులేటి వేణుగోపాలమూర్తి వేనివారుగు, సి. ఆర్. దేవి మొదలైన డైరెక్టర్లుగా ఎన్నుకోబడినారు. మరో ఇద్దరు డైరెక్టర్లుగా ఎన్నుకోబడవలసి వుంది.

(ప్రా. వి)

వృత్తివిద్యాకోర్సులలో సీట్ల కేటాయింపులు: రాష్ట్ర ప్రభుత్వంచే ఆదేశాలు జారీ

హైదరాబాదు, నవంబరు 17: అన్ని వృత్తి కోర్సులలో గ్రామీణ అభ్యర్థులకు ఏ మేరకు కేటాయింపులు చేయాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. ఇవి వచ్చే సంవత్సరానికి అమలులోకి వస్తాయి.

ఇప్పటి వరకు పట్టణాల అర్హత గ్రామీణ విద్యార్థులకు అభ్యర్థులతో పోటీ పడవలసి వస్తోంది. ఇకపై వారికి ఆ పరిస్థితి వుండదు. గ్రామీణ అభ్యర్థులకు ఎంపిక చేయాలి. ఇది చేసిన తర్వాత అర్హత ప్రాతిపదికన్ పట్టణ గ్రామీణ అభ్యర్థులను ఎంపిక చేయాలి.

ఇంజనీరింగ్, వైద్యం, పశువైద్యం, వ్యవసాయం, సాంకేతిక విద్య, పాలిటెక్నిక్ కోర్సులు, ఫార్మసీ, నర్సింగ్ కోర్సులు, ఫిషరీస్ కోర్సులకు సంబంధించి ఈ ఉత్తర్వులు అమలవుతాయి. ఇవి ప్రభుత్వం ఆదేశించింది.

ఇవి కాకుండా ఇతర వృత్తి కోర్సులలో ఉదా: కామర్స్, ఆర్ట్స్ కోర్సులు, ఇంజనీరింగ్, వైద్యం, పశువైద్యం, వ్యవసాయం, సాంకేతిక విద్య, పాలిటెక్నిక్ కోర్సులకు సంబంధించి ప్రభుత్వం 1970 నాటి జీఓలో ఉత్తర్వులు జారీ చేసింది.

ఇంజనీరింగ్ కోర్సులకు 14 శాతం, వైద్యానికి 4 శాతం, పశువైద్యానికి 25 శాతం, గ్రూపు ఎ—4 శాతం, గ్రూపు బి—10 శాతం, గ్రూపు సి 1 శాతం, గ్రూపు డి 4 శాతం రిజర్వేషన్లు అభ్యర్థులకు ఎంపిక విధానాన్ని కూడా విడుదల చేశారు. ఈ ఉత్తర్వులు జారీచేసిన కొద్దిరోజుల్లోనే అభ్యర్థుల నుండి అభ్యంతరాలు వస్తున్నాయి. వివిధ ఫ్యాకల్టీలకు దరఖాస్తులు కోరేటప్పుడు కమాండ్ ఏరియా నుండి అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ఇంజనీరింగ్, వైద్యంలో ముఖ్యంగా ఎక్కువ కోర్సులలో సీట్లు తక్కువగా ఉన్నప్పుడు గ్రామీణులకు ఇచ్చినట్లు కోటాలో కేటాయింపులు చేయడంలో చాలా అన్యాయం జరుగుతుందని ఇప్పటికే ఫిర్యాదులు వస్తున్నాయి. ఇటువంటి పరిస్థితి ఏర్పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ఇప్పటి వరకు ప్రభుత్వ విద్యాలయాలు లేదా కాలేజీలు లేని ప్రాంతాలకు మాత్రమే ఈ ఉత్తర్వులు అమలవుతాయి. ఇవి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ విద్యాలయాలు లేదా కాలేజీలు ఉన్నచోట అమలవడంలేదు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కొన్ని సంకేతక కోర్సులు కాకుండా ఇతర కోర్సులకు అర్హత ప్రాతిపదికన్ కేటాయింపులు చేస్తున్నారు. ఈ అర్హత విద్యార్థులకు, విద్యార్థులకు రెండు, మెరుగైన విద్యార్థులకు ఒకటి చొప్పున కేటాయింపులు చేస్తారు. వివిధ కోర్సులకు ఇవి ఇలా నిష్పత్తులు ఏర్పరచారు. ఉదా: ఆర్ట్స్ కోర్సులకు 1970 నాటి జీఓలో ఉత్తర్వులు జారీ చేసింది.

ఇంజనీరింగ్ కోర్సులకు 14 శాతం, వైద్యానికి 4 శాతం, పశువైద్యానికి 25 శాతం, గ్రూపు ఎ—4 శాతం, గ్రూపు బి—10 శాతం, గ్రూపు సి 1 శాతం, గ్రూపు డి 4 శాతం రిజర్వేషన్లు అభ్యర్థులకు ఎంపిక విధానాన్ని కూడా విడుదల చేశారు. ఈ ఉత్తర్వులు జారీచేసిన కొద్దిరోజుల్లోనే అభ్యర్థుల నుండి అభ్యంతరాలు వస్తున్నాయి. వివిధ ఫ్యాకల్టీలకు దరఖాస్తులు కోరేటప్పుడు కమాండ్ ఏరియా నుండి అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ఇంజనీరింగ్, వైద్యంలో ముఖ్యంగా ఎక్కువ కోర్సులలో సీట్లు తక్కువగా ఉన్నప్పుడు గ్రామీణులకు ఇచ్చినట్లు కోటాలో కేటాయింపులు చేయడంలో చాలా అన్యాయం జరుగుతుందని ఇప్పటికే ఫిర్యాదులు వస్తున్నాయి. ఇటువంటి పరిస్థితి ఏర్పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ఇప్పటి వరకు విశ్వవిద్యాలయాలు లేదా కాలేజీలు లేని ప్రాంతాలకు మాత్రమే ఈ ఉత్తర్వులు అమలవుతాయి. ఇవి ఇప్పటికే ఉన్న ప్రభుత్వ విద్యాలయాలు లేదా కాలేజీలు ఉన్నచోట అమలవడంలేదు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కొన్ని సాంకేతి